విన్నకోట సుశీలాదేవి

# చెయ్యని నేరం



టైపురైటరు మీాదనున్న ఆఖరికాగితం టైపుచేసి వెనక్కివాలింది నీరజ. అయిదుకు ఇంకా పది నిముషాలు వుంది. చేతుల్తో తలనొక్కుకుంటూ 'అబ్బ ఎప్పటికి గడిచేను టైము' అనుకుంది.

ఆ రోజు గడియారం నెమ్మదిగా నడుస్తున్నట్లు అన్పించింది. గడియారం వేపు చూస్తూ కూర్చుంది నీరజ.

సారథి ఈ సమయానికి ఏం చేస్తున్నాడో! బహుశ తనకిలానే తొందరగా గడవని గడియారాన్ని తిట్టుకుంటూ కూర్చున్నాడేమో!

తామిద్దరూ ఒకే ఆఫీసు. కానీ సెక్షన్లు వేరు ఎప్పుడయినా ఇంటర్‌వెల్లో కలుసుకుంటూ వుండేవారు. కానీ మిగతా స్టాఫ్ వెకిలిగా చూస్తుంటారు. అందుకే ఎంత అవసరంగా మాట్లాడుకోవాలన్నా ఆఫీసు లో కలుసుకోవడం మానేశారు. తమ మీాటింగ్ ప్లేస్ పార్కు బీచ్ అయ్యాయి.

"అమ్మగారూ మిమ్మల్లేనండి" ప్యూను గట్టిగా పిలవడంతో ఈ లోకంలోకి వచ్చింది నీరజ.

"ఏ... ఏమిటి రంగయ్యా" సరిగ్గా కూర్చుంది.

"అయ్యగారు పిలుస్తున్నారండీ" చెప్పి వెళ్లిపోయాడు.

నీరజ కంగారుగా లేచి ఆఫీసు గదిలోకి వెళ్లింది. ఆఫీసరు బట్టతలని పెన్నుతో గీరుకుంటూ ఫైలు చూస్తున్నాడు.

"పిలిచారా సార్!" వినయంగా అడిగింది. ఆయన కళ్లద్దాలలోంచి తీక్షణంగా చూశాడు!

"నేనిచ్చిన కాగితాలు టైపు చేశావా" బట్టతలమీాదనున్న నాలుగు వెంట్రుకలను సర్దుకుంటూ అడిగాడు.

"ఆ చేశానండీ"

"తీసుకురా" ఆజ్ఞాపించాడు.

ఆ మాటకి కోపం వచ్చింది నీరజకి 'కాగితాలు కూడా నేనే తీసుకురావాలా? ఇక ప్యూనెందుకు?' అనుకుంది రోషంగా.

తన కోపాన్ని దేనిమీాద చూపాలో తెలీక ధనధన నడుచుకుంటూ వచ్చి ఫైలు తీసుకుని ఆఫీసరు ముందు పెట్టింది.

ఎర్రబడిన నీరజ ముఖం నీరెండలో మెరిసే నీరజం లాగా వుంది. నీరజ ముఖాన్ని చూడగానే ఆఫీసర్ హృదయం భగ్గుమంది. అందమైన ఆడపిల్లల్ని చూడగానే ఆయనకు తన భార్య అనాకారితనం గుర్తుకు వస్తుంది. గుండెల్లో మంటరేగుతుంది. ఆ మంటని తనకు సమీాపంలో వుండే వ్యక్తి మీాద చూపుతుంటాడు.

ఈ రోజు ఆయన కోపానికి నీరజ గురవుతోంది.

ఆయనలోని మరో బలహీనత అందాన్ని అనుభవంలోకి తెచ్చుకోక పోవడం. అందమైన ఆడపిల్లల్ని భార్యలుగా వూహించుకుంటూ టెక్నికలర్ కలలు కంటాడు. కానీ వాస్తవంలో వాళ్ల చెయ్యి పుచ్చుకోడానిక్కూడా జంకుతాడు.

ఈ రోజు నీరజ రోజూ కన్నా మెరిసిపోతోంది. తలంటుపోసుకున్న జుట్టు వదులుగా జడవేసుకుంది. ఆ జడలో ఒకవైపు తొంగి చూస్తోన్న పచ్చగులాబి ఆలివ్ గ్రీన్ నైలెక్సు చీర, జాకట్టు మెడలో ముత్యాల గొలుసు.

"ధ...ధ... ఆఫీసుక్కూడా ఇలా పెళ్ళికుతురిలా అలంకరించుకు రావాలా" పళ్లు పటపట కొరికాడు.

"ఈ కాగితాలుకూడా టైపుచెయ్యి" ఒక బొత్తెడు కాగితాలు ఆమె ముందు పడేశాడు.

వాటిని చూసేసరికి నీరజకు గుండె ఆగినట్లయింది. "ఇవన్నీ టైపు చేసేసరికి రాత్రి ఎనిమిదవుతుంది. సారథి తనూ కలిసి ఈ రోజు వేసుకున్న ప్రోగ్రాం ఏం కావాలి' దిగులుపడింది.

"పట్టుకెళ్లు, ఇంకా నిలబడ్డావే?" ఉరిమాడు.

"సార్... ఇవాళ..." భయం భయంగా చూసింది.

> రోజూ అయిదు నిముషాల ముందే ఫైళ్ళు కట్టేసి నీరజ సెక్షన్‌లోకి రావడం— ఆమె వేపు చూడటం అలవాటు అతనికి! ఇద్దరూ క్షణంసేపు కళ్లతోనే మాట్లడుకుంటూరు, మరో పావుగంటకు నీరజ కూడా బయలుదేరుతుంది.

విచారంతో వున్న నీరజ ముఖంలో అందం కాస్త తగ్గినట్లయింది. ఆఫీసరు గుండె శాంతించింది.

"ఏమిటి" సౌమ్యంగా అడిగాడు.

"ఇవ్వాళ నా పుట్టిన రోజండి... మా అమ్మ ఎదురు చూస్తుంది. నేను ఇంటికెళ్లాలి. రేపు తొందరగా వచ్చి చేస్తాను" వుపిరి బిగపట్టి మెల్లగా చెప్పింది.

"పుట్టిన రోజులు... పార్టీలు... నేనింతవరకూ ఒక్క పుట్టినరోజుకూడా చేసుకోలేదు" గొణుక్కున్నాడాయన.

"సార్. ఈ రోజుకు క్షమించండి రేపు మీారొచ్చేసరికి రెడీ చేసి పెడతాను" బ్రతిమలాడింది. ఆయన పట్టుదల కళ్లలో నీళ్లు తెప్పించసాగింది!

ఆ కన్నీరు చూసి ఆయన పూర్తిగా శాంతించాడు "ఇవ్వాళ ఈ పిల్ల పొగరణిచాను" అనుకుని గర్వంగా ఫీలయ్యాడు.

"సరే! ఈ రెండు కాగితాలు చేసి ఇచ్చెయ్, మిగతావి రేపు చేద్దువుగానీ" పూర్తిగా లొంగితే బాగుండదని అన్నాడు.

"సరేసార్" నీరజ వాటిని తీసుకుని బయటకు వచ్చింది.

అయిదుకు అయిదునిముషాలుంది. మెషీన్ మీాదికి పేపర్లు ఎక్కించసాగింది. మిగతా స్టాఫ్ కాగితాలు కట్టేసి ఇళ్ళకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు.

"రంగయ్యా కాసిని మంచినీళ్లిస్తావా?" సారధి గొంతు వినబడింది!

"అలాగేనయ్యా!" అంటూ ప్యూను హాల్లో మూలనున్న వాటర్ కూలర్ దగ్గరకు వెళ్లాడు.

నీరజ తలెత్తి చూసింది.

సారధికళ్లు నీరజనే చూస్తున్నాయి. ఆ కళ్లల్లో ఎన్నో భావాలు ఎన్నో సందేహాలు అవి ఒక్క నీరజకే అర్థమవుతాయి.

రోజూ అయిదు నిముషాల ముందే ఫైళ్లు కట్టేసి నీరజ సెక్షన్‌లోకి రావడం— ఆమె వేపు చూడటం అలవాటు అతనికి! ఇద్దరూ క్షణంసేపు కళ్లతోనే మాట్లడుకుంటూరు. ఆ తర్వాత సారధి వెళ్లిపోతాడు. మరో పావుగంటకు నీరజ కూడా బయలుదేరుతుంది.

"ఇదిగో నయ్యా" "సారధి వులిక్కిపడి గ్లాసందుకున్నాడు. నీళ్లు గటగటా తాగేసాడు.

నీరజని కళ్లతోనే 'త్వరగా వచ్చేయమని' అడిగాడు.

నీరజ కళ్లతోనే సమాధానం చెప్పింది.

ఆ సందేశం అందుకుని సారధి వెళ్లిపోయాడు!

నీరజ వేళ్లు టైపు మిషను మీాద వేగంగా కదులుతున్నాయి. మనస్సు ఎక్కడో... ఏవేవో సుందర లోకాల్లో విహరిస్తోంది.

ఈ కాస్తపని పూర్తిచేసి త్వరగా ఇంటికెళ్లాలి. సారధి

ప్రెజెంట్ చేసిన చీర జరీ పువ్వులు కుట్టిన తెలుపు నైలెక్స్ చీర కట్టుకోవాలి. అది కట్టుకుని సారథి దగ్గరకు వెడితే... అతడు తనని దగ్గరకు తీసుకుని...'' శరీరం పులకరించింది.

ఆ పేపర్ తీసి మరొక పేపరు పెట్టింది. మళ్లీ అలవాటు పడిన వేళ్లు దైపు మిషీన్ మీద కదులుతుంటే .... మనస్సు ఆలోచనల్లో పడింది.

“సారథిని ఇంటికి తీసుకెళ్లి ఇవ్వాళయినా అమ్మకు పరిచయం చెయ్యాలి ... సారథి విషయం పూర్తిగా చెప్తే అమ్మ ఏమంటుందో? బహుశా తన స్నేహితురాలు జయ లాగానే “ఒకసారి పెళ్లయిన వాడిని, అందునా భార్యాపిల్లలు బ్రతికుండగానే పెళ్లాడతావా?'' అంటుం దేమో...

కానీ అంత ఆశ్చర్యపడాల్సిన విషయం కాదది. అతడికి పెళ్లయింది. నిజమే, కానీ భార్యకి, అతడికి సరిపడదు... ఇద్దరికీ ఏ విషయంలోనూ ఏకాభిప్రాయం లేదట. ప్రతిక్షణం అతడిని సతాయిస్తూ వుంటుందిట. అతడికి భార్యవలన ఏమాత్రం సుఖం లేదు. అతనికి తను నచ్చింది. తన భావాలు నచ్చాయి. తనకూ అంతే. తామిద్దరు పరస్పరం అర్థం చేసుకున్నారు. ఒకరిని విడిచి



ఒకరు వుండలేని స్థితికి వచ్చారు. తల్లిదండ్రులు బలవంతంగా అంటగట్టిన పెళ్లాన్ని ఎలాటిదయినా భరించాలా! జీవితం ఒక్కరోజుది కాదు, నూరేళ్ల బ్రతుకుని ఆనందంగా గడపాలి, కానీ మూర్ఖపు సంప్రదాయాలకు బలిపెట్టడం అవివేకం.

సారధి చాలా అందగాడు, గొప్ప సౌందర్యా రాధకుడు.

"నీరూ నువ్వు నా పెళ్లికి ముందు కనిపించి వుంటే ఎంత బాగుండేది, నేను రొంపిలోకి దిగేవాడిని కాను, నీలాటి చదువు అందం , ఆదర్శభావాలు కల భార్య కావాలని తపించిపోయాను. ఏం లాభం, ప్రాప్తం వుండొద్దు, పనికిరాని మొద్దు దొరికింది" బాధగా అన్నాడు.

తను అతడిని చూసి జాలిపడింది.

"పోనీ సారథీ! ఆమెని మార్చడానికి ప్రయత్నించకూడదూ!"

"శిల్లో చైతన్యం వస్తుందా?"

"నీరూ, నువ్వే, నా చైతన్యానివి, నా ప్రకృతివి, నా ఊర్వశివి నీరూ... నీరూ...."

ఒప్పున ఆగిపోయింది మిషన్. నీరజ రెండు కాగితాలని ప్యూనుకిచ్చి బ్యాగు తీసుకుని బయటకు నడిచింది.

అరగంటలో తయారయి టాక్సీ ఎక్కి పార్కు ముందు దిగింది. రోజూ తాము కూర్చునే చోటుకి నడిచింది. క్రోటను మొక్క ప్రక్కన సారధి. అతడి ప్రక్కన ఒక చక్కని పాప...

ఆ పాపతో పరిసరాలు కూడా మర్చిపోయి కబుర్లు చెప్తున్నాడు సారధి. పకపకా నవ్వుతున్నాడు.

సారధి తనకోసం ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తూ వుంటాడనుకుంది. తను రాగానే అలక సాగిస్తాడని ఆ కోపాన్ని పోగొట్టి నవ్వించాలనుకుంటూ వచ్చింది.

కానీ ఇక్కడి పరిస్థితి వేరుగా వుంది.

"నీరూ నువ్వొచ్చి ఎంతసేపయింది." సారధి అడిగాడు.

"కూర్చో నీ కోసమే చూస్తున్నా!" చెయ్యిపట్టి లాగాడు.

క్రింద కర్చీఫ్ వేసుకుని కూర్చుంది.

"నీరూ, తెల్లచీరలో దేవతలా వున్నావు" అన్నాడు నీరజని గుచ్చిగుచ్చి చూస్తూ.

ఎప్పటిలా ఆ మాటలు సంతోషాన్ని కలిగించలేదు. ఆ చూపులు పులకింతలు రేపలేదు.

"డాడీ... ఎవరీ అమ్మాయి" పాప సారధి మెడచుట్టూ చేతులు వేసి గుసగుసగా అడిగింది.

సారధి నవ్వి పాపని ఒళ్లోకి తీసుకున్నాడు. "బేబీ, ఈవిడ నీకు ఆంటీ అవుతుంది, నమస్తే చెప్పు."

"నమస్తే" అంది కళ్లు, చేతులు తిప్పుతూ. నీరజ నవ్వింది. ఆ నవ్వులో జీవంలేదు.

"బేబీ ఎలావుంది ఆంటీ" అనడిగాడు సారధి నవ్వుతూ.

"చాలా బాగుంది"

నీరజ ఎటో చూస్తూ - ఆలోచించసాగింది. "నీరూ, అలావున్నావే" అనడిగాడు సారధి.

"ఏం లేదు"

"ఆఫీసులో వర్కు ఎక్కువయిందా" ఆప్యాయంగా చూశాడు.

'అబ్బే, లేదు!'

"మా అమ్మాయిని తీసుకు రావడం మంచిదయింది. నువొచ్చేవరకూ మంచి కాలక్షేపం. ఊపిరి పీల్చుకోనివ్వకుండా ప్రశ్నలతో చంపిందనుకో" పాప తల ప్రేమగా నిమిరాడు.

"పాపా నీపేరేమిటి!" నీరజ అడిగింది.

"సుధ ఒట్టి అల్లరిపిల్ల" సారధి సమాధానం చెప్పాడు నీరజ పాప వేపు చూసింది. తెల్లగా బొద్దుగా వుంది పాప. విశాలమైన కళ్లు – ఎర్రని చిన్న నోరు - ఇంకా, ఇంకా చూడాలనిపిస్తోంది పాప, సారధి తెల్లగా వుండడు, బహుశా వాళ్లమ్మ తెలుపేమో.

"నీరూ ఏమిటలా చూస్తున్నావ్, నీ బర్త్‌డేకి మా పాప తెచ్చిన బహుమతేమిటో చెప్పుకో" ఉత్సాహంగా అన్నాడు.

నీరజ ఉత్సాహం చూపలేదు. ఆలోచనలన్నీ పాప చుట్టూనే తిరుగుతున్నాయి. సారధికి కూతురుందని తెలుసు. కానీ ఆ పిల్ల - ఇంత చక్కగా ఉంటుందనుకోలేదు. అంతేకాదు ఆ పాపకి సారధి దగ్గర ఇంత చనువని తెలీదు. నీరజ సంతోషం గాలితీసిన బెలూన్‌లా అయిపోసాగింది. ఆమె మనసులో ఎన్నో సందేహాలు.

నీరజ స్థితి సారధికి ఆశ్చర్యం, ఆందోళన కలిగించాయి!



సన్నబడి

"ఉన్నట్టుండి మన అప్పారావు మాష్టారు అంత సన్నబడిపోయారేమిటి?" ఆశ్చర్యంగా అడిగాడుశంభులింగం.

"అదుగో! ఆ మధ్యాహ్న భోజన పథకం రద్దుచేసినప్పటినుంచే ఆ తరుగుదల" చెప్పాడు జంబులింగం.

—మాధవ్ (గుంటూరు)

వుత్సాహానికి మారుపేరులా వుండే నీరజ ఇంత స్తబ్దుగా ఉందంటే... ఏదో పెద్ద కారణమే వుండివుంటుంది" అనుకున్నాడు.

"నీరూ" భుజం మీద చెయ్యి వేశాడు. "ఎందుకిలా వున్నావ్ నాతో చెప్పవూ" అనడిగాడు.

నీరజ నవ్వేసింది. "అబ్బే! ఏం లేదు సారధీ, ఆఫీసులో వర్కు.... కొద్దిగా తలనొప్పి! అంతే"

సారధి ఏదో అనబోయాడు.

"డాడీ నాకది కొనిపెట్టవ్" పాప దూరంగా చిన్నకుర్రాడు అమ్ముతున్న పీచుమిఠాయి చూపిస్తూ అడిగింది.

"తర్వాత కొందాం లేమ్మా" అని నీరజతో ఏదో మాట్లాడబోయాడు. కానీ పాప అతడిమాటలు చొరనీయకుండా పేచీ పెట్టసాగింది.

"అబ్బ! పట్టుకుంటే వదలదు. నీరు ఇప్పుడే వస్తా!" సారధి లేచి పాపచేతిని పట్టుకున్నాడు.


"డాడీ! మూడు కొనాలి! నీకు, నాకు, అమ్మకీ! తెలిసిందా!"

"అలాగేనమ్మా!"

వెడుతున్న ఆ ఇద్దరి వేపు రెప్పవాల్చకుండా చూసింది. ఇందాకటి నుండీ— తనని బాధిస్తున్న సమస్యకి పరిష్కారం దొరికినట్లయింది. మనస్సు మబ్బు విడిన నీలాకాశం అయింది. హాయిగా ఊపిరి పీల్చింది.

అమ్మ ఎప్పుడూ అంటుండేది "తండ్రి లేని ఆడ పిల్లల జీవితం కష్టమమ్మా! అందులో వాళ్ల బీదవాళ్లయితే వాళ్లపాట్లు ఆ భగవంతుడికే తెలుసు."

తను చిన్నప్పుడే తండికి దూరమైంది. తను పుట్టిన రెండేళ్లకే తండ్రి, అమ్మనీ, తననీ వదిలేసి ఎవరినో పెళ్లిచేసుకుని వెళ్లిపోయాడు. బంధువు లందరూ అమ్మని [illegible] చేసినా— అమ్మ ధైర్యంగా నిలబడి తనకి విద్యాబుద్ధులు చెప్పించింది. తండ్రిని ఏమనేవారు కాదు. ధైర్యంగా నిలబడ్డ అమ్మనే పతితని, కులటని నిందించేవారు. అమ్మ వాళ్ళమాటలు వినలేక





## తాగుబోతు

"ఇకముందు ఒక్క రూపాయికూడా యివ్వను. ఈ రోజునుంచి నీవు చచ్చినట్టే లెక్క" అరిచాడు తండ్రి.

"అయితే నా అంతిమ సంస్కారానికయే ఖర్చు డబ్బును వెంటనే తీయండి!" అన్నాడు తాగుబోతు కొడుకు.

—సిరిసిల్లా రశీద్ శిక్షక్ (జంగంపల్లి)

బాధపడుతూ— అప్పుడప్పుడు ఆ కోపాన్నంతా తన మీద చూపేది. అమ్మ నవ్వుతూ ఉన్న క్షణాల్ని వేళ్లపై లెక్క పెట్టవచ్చు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్లు వుండేది. తను ప్రేమకి, ఆప్యాయతకీ దూరమైంది. తన బాల్యం, తొలి యవ్వనపు రోజులన్నీ నిరాసక్తంగా గడిచాయి. తనలాటి దౌర్భాగ్యం ఎవరికీ రానివ్వద్దని అనేకసార్లు దేవుడిని ప్రార్థించింది.

ఇప్పుడు సారధి భార్యకు విడాకులిచ్చి తనని పెళ్లి చేసుకుంటే — పాప ఏమవుతుంది. ఇన్నాళ్లూ తను నాణానికి ఒకవేపుని గూర్చే ఆలోచించింది. రెండోవేపుని చూడలేకపోయింది.

ఒకసారి సారధి అన్నాడు "నీరూ! అంధకారం లాంటి నా జీవితంలోని వెలుగురేఖ నా కూతురే! నా పాప లేకపోతే నేనెప్పుడో ఇల్లు వదిలి పోయేవాడిని"

అప్పుడా మాటలకు నవ్వుకుంది కానీ— ఆ మాటల్లోని అర్థాన్ని గ్రహించలేక పోయింది.

ఇప్పుడు తెలుస్తోంది అసలు నిజం. తల్లిదండ్రుల మధ్యనున్న బంధాన్ని— శాశ్వతం చేసేవారు పిల్లలు! పిల్లల కోసమైనా తమ మధ్యనున్న వైషమ్యాలు మరిచి దగ్గరకు చేరే వారెందరో వున్నారు.

తను సారధిని చేసుకుంటే— సారధి పాపని మార్చిపోలేడు. పాప తల్లిని వదల్లేదు... అప్పుడు తన జీవితం ఎంత నరకమై వుండేది.

"నీరూ! ఇదుగో... నీకు" నీరజ తలెత్తింది. పాప తాను కాస్త తింటూ— తండ్రి నోటికి అందిస్తోంది. సారధి పాపని ఆప్యాయంగా ముద్దుపెట్టుకుంటున్నాడు.

ఆ దృశ్యం మనోహరంగా కనబడింది నీరజకి! "భగవాన్ నన్ను పాపం నుండి కాపాడావు! లేకపోతే తనెంత నేరం చేసివుండేది, ఈ పాపని తండ్రి ప్రేమకు దూరం చేసి— పాపని మానసికంగా హత్యచేసేది, ఎంత ఘోరం జరిగేది!"

"నీరూ తీసుకో!"

మిఠాయి అందుకుంది.

"సారధీ, నేను వెడతాను" అంది.

సారధి ఆశ్చర్యపోయాడు.

"నీరూ అప్పుడేనా! హోటల్లో డిన్నర్... పిక్చర్... మన ప్రోగ్రామ్ మర్చిపోయావా!"

"లేదు సారధీ! అమ్మకి ఒంట్లో బాగాలేదు. నేను వెళ్లాలి" అంది.

"అరె... అలాగా... మరి చెప్పవే! నేనూ వస్తాను పద"

"అబ్బే... మరేం గాబరాలేదు. పాపకూడా వుందిగా... ఇప్పుడు వద్దు! రేపు వద్దువుగాని" అంది.

"నీరూ! నీ బర్త్‌డే చాలా చప్పగా గడిచింది" విచారంగా అన్నాడు సారధి.

"అదేం లేదు సారధీ! చాలా బాగా గడిచింది. ముఖ్యంగా మీ అమ్మాయిని చూశాను. ఈ రోజు నా జీవితాంతం జ్ఞాపకం వుంటుంది."

"అవసరమైతే ఫోను చెయ్యి"

"అలాగే వెళ్ళొస్తా పాపా! నువ్వు మీ డాడీ మా ఇంటికి రావాలి" అంది నీరజ.

"ఆ మా అమ్మకూడా వస్తుంది! మేం ముగ్గురం కలిసి వస్తాం!" అంది పాప!

నీరజ నిట్టూర్చింది.

"అలాగేనమ్మా! తప్పకరండి! మీ అమ్మని కూడా తీసుకురండి!" పాపని ముద్దుపెట్టుకుంది.

"వెళ్లొస్తా సారధీ" నీరు నిండిన కళ్లతో సారధిని ఒక్కసారి తృప్తిగా చూసి వెనుదిరిగింది నీరజ!

ఆమె ప్రవర్తన అర్థంకాక చకచకా నడిచివెడుతున్న నీరజవేపు ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయాడు సారధి! *


ఆంధ్రా హెరాల్డ్ రాబిన్స్
చందు సోంబాబు
# పరమహంస
వివరాలు త్వరలో